అభివృద్ధిలో జిల్లా ముందడుగు

- ప్రజల జీవన నైపుణ్యాలు పెంచేలా సంక్షేమ పథకాల అమలు
- చెంచు గిరిజనుల అభివృద్ధికి ప్రభుత్వాలు ప్రత్యేక శ్రద్ధ
- కలెక్టర్, ఎస్పీని కలిసిన శిక్షణ ఐఏఎస్ అధికారుల బృందం

కలెక్టర్, ఎస్పీతో మాట్లాడుతున్న ట్రైని ఐఏఎస్ అధికారులు

నాగర్‌కర్నూల్ టౌన్, జూన్ 19: జిల్లా కేంద్రంలోని కలెక్టర్ చాంబర్‌లో తెలంగాణ దర్శన్‌లో భాగంగా 2024 బ్యాచ్‌కు చెందిన సలోని చబ్రా, హర్ష్ చౌదరి, కరోలియన్ చింగ్ తిన్నవి, కొయ్యడ ప్రణయ్ కుమార్ కలెక్టర్ సంతోష్, ఎస్పీ వైభవ్ రఘునాథ్ శిక్షణ ఐఏఎస్ అధికారుల బృందం కలిసారు. ఈ సందర్భంగా శిక్షణ కలెక్టర్లు జిల్లాలో అటవీ ప్రాంతంలో జీవిస్తున్న చెంచు ప్రజల జీవన విధానం వారి విద్య, వైద్యం ఆదాయ వనరుల నిర్వాహణ, జిల్లాలోని గ్రామీణ ప్రాంతాల్లో, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, స్కూల్స్, అంగన్‌వాడీ కేంద్రాలు, రైతు వేదికలు, నీటి ప్రాజెక్టులు తదితర అంశాలను క్షేత్రస్థాయిలో పరిశీలన చేసినట్లు, పర్యటనలో ఎదురైన విషయాలను కలెక్టర్ దృష్టికి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై ట్రైనీ అధికారులకు సమగ్రంగా వివరించారు. సాగునీటి ప్రాజెక్టుల పురోగతి, రైతు రుణమాఫీ అమలు, గిరిజన రైతులకు ప్రత్యేక పథకాల విధానం, ఇందిరమ్మ ఇండ్ల తదితర వాటి గురించి వివరించారు.

పుస్తక పఠనంపై పట్టు సాధించాలి

పాఠశాలలోని భోజనాన్ని పరిశీలిస్తున్న డీఈవో రమేశ్‌కుమార్

- డీఈవో రమేశ్ కుమార్

పెద్దకొత్తపల్లి, జూన్ 19: విద్యార్థులు పాఠాలను వినడం , నోట్స్ రాయడం మాత్రమే కాకుండా వారిలో పఠనా నైపుణ్యాన్ని పెంపొందించేం దుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని డీఈవో రమేశ్‌కుమార్ ఆదేశించారు. గురువారం మండలంలోని దేవునితిర్మాల పుల్‌లో ప్రభుత్వ పాఠశాలను ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలోని మధ్యాహ్న భోజనం తీరుతెన్నులను పరిశీలించారు. అనంతరం విద్యార్థులు, ఉపాధ్యాయులతో కలిసి పాఠశాల ఆవరణలో మొక్కలను నాటారు. డీఈవో వెంట బాలిక విద్యాభివృద్ధి అధికారి శోభారాణి తదితరులు ఉన్నారు.

ఎన్నికల హామీలు అమలు చేయాలి

మాట్లాడుతున్న బాల్ నర్సింహ

నాగర్‌కర్నూల్ రూరల్, జూన్ 19: కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను సాకుల పేరుతో దాట వేయకుండా వందశాతం అమలు చేయాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు ఎం.బాల్‌నర్సింహ డిమాండ్ చేశారు. గురువారం జిల్లా కేంద్రంలోని సీపీఐ కేంద్ర కార్యాలయంలో జరిగిన జిల్లా కార్యవర్గ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రైతు భరోసా సాయాన్ని కర్షకులకు ప్రభ్వం పూర్తిస్థాయిలో అందించడం లేదన్నారు. ఏవేవో కొర్రీలు చూపుతూ పెట్టుబడి సాయం అందకుండా చూడడం సరికాదన్నారు. రైతు రుణమాఫీ విషయంలో కూడా సర్కారు చిత్త శుద్ధి వహించలేదని అసహనం వ్యక్తం చేశారు. ఇందిరమ్మ ఇండ్ల పథకంలో అర్హులందరికీ ఇండుల ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఆరు గ్యారెంటీలు అమలు చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యుడు పెబ్బేటి విజయుడు, సీపీఐ రాష్ట్ర సమితి సభ్యుడు హెచ్.ఆనంద్, ఎస్ఎండీ ఫయాజ్, వార్ల వెంకటయ్య, కేశవులు గౌడ్, నర్సింహ, పరశురాం పాల్గొన్నారు.

నిబంధనలు పాటించకపోతే చర్యలు

పుస్తకాల షాప్‌ను సీజ్ చేస్తున్న ఎంఈవో

కల్వకుర్తి రూరల్, జూన్ 19 : ప్రైవేట్ పాఠశాలలు తప్పనిసరిగా ప్రభుత్వ నిబంధనలు పాటించాలని, లేక పోతే చర్యలు తప్పవని ఎంఈవో శంకర్‌నాయక్ హెచ్చరించారు. గురువారం పట్టణంలోని మిలీనియం పాఠశాలలో నిబంధనలకు విరుద్ధంగా పుస్తకాలు విక్రయిస్తున్నారనే సమాచారంతో ఏబీవీపీ నాయకులు వంశీ, ప్రశాంత్, మోహన్ పాఠశాల ఎదుట ఆందోళన నిర్వహించారు. విద్యార్థుల తల్లిదండ్రులకు బలవంతంగా పుస్తకాలు విక్రయిస్తున్నారని ఎంఈవోకు సమాచారం ఇవ్వడంతో అక్కడకు చేరుకొని పుస్తకాలను సీజ్ చేశారు. ప్రైవేట్ పాఠశాలలు నిబంధనలు పాటించకుంటే శాఖాపర వైఖ చర్యలు తప్పవన్నారు.

కస్తుర్బాలో చేరిన పేద విద్యార్థిని మౌనిక

కొల్లాపుల్ రూరల్, జూన్ 19 : పట్టణంలోని నాలుగోహార్డు దళిత కాలనీకి చెందిన పేద విద్యార్థిని మౌనిక తండ్రి చనిపోవడంతో ఎనిమిదో తరగతి వరకు చదివింది. ఆర్థిక ఇబ్బందులతో తర్వాత చదువుకు పుల్‌స్టాప్ పెట్టగా.. ఈ విషయాన్ని స్వచ్ఛంద సంస్థ ఫౌండర్ కలమంద శేఖర్.. ఎంఈవో ఇమ్మా న్యూయల్ దృష్టికి తీసుకెళ్లాడు. దీంతో ఎంఈవో స్పందించి పట్టణంలోని కస్తుర్బాగాంధీ పాఠశాలలో మౌనికను 9వ తరగతిలో చేర్పించనట్లు సంస్థ కో-ఆర్డినేటర్ శేఖర్ తెలియజేశారు. కార్యక్రమంలో కురుమయ్య, జగదీశ్, శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.

అమెరికా- ఇజ్రాయిల్ మారణహోమాన్ని ఆపాలి

నాగర్‌కర్నూల్ టౌన్, జూన్ 19: అమెరికా-ఇజ్రాయిల్ మారణహోమాన్ని ఆపాలని సీపీఎం జిల్లా కార్యదర్శి పర్వతాలు సూచించారు. గురువారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇజ్రాయిల్ మానవత్వం లేకుండా పాలస్తీనాలోని దవాఖానలపై దాడులకు దిగడం సరికాదన్నారు. వెంటనే ఈ దాడులను ఆపాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సభ్యులు శ్రీనివాసులు, రామయ్య, అశోక్, వెంకటేశ్, మల్లికార్జున్, కుర్మయ్య ఉన్నారు.

గ్రామాల్లో సమస్యలు లేకుండా చూస్తాం

భోజనాన్ని పరిశీలిస్తున్న ఎంపీడీవో బ్రహ్మచారి

వంగూరు, జూన్ 19: గ్రామాల్లో తాగునీటి సమస్యతో పాటు ప్రతి సమస్యను పరిష్కరిస్తామని ఎంపీడీవో బ్రహ్మచారి పేర్కొన్నారు. గురువారం మండలంలోని కోనేటిపూర్‌లో పైపులైన్‌లను పరిశీలించి లీకేజీలకు మరమ్మతు చేపట్టి తాగునీటి సమస్య లేకుండా చేస్తామన్నారు. అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులకు అందించే పౌష్టికాహారాన్ని పరిశీలించారు. సర్వాయిపల్లిలోని ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి విద్యార్థులకు నాణ్యతగా వడ్డించాలని సిబ్బందికి సూచించారు. అనంతరం గ్రామంలో నాటిన మొక్కలను పరిశీలించి వాటికి నిత్యం నీటిని అందించాలని సంబంధిత సిబ్బందిని ఆదేశించారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

నాగర్‌కర్నూల్ టౌన్, జూన్ 19: మండలంలోని సింగోటం గ్రామానికి చెందిన 1998-99 బ్యాచ్‌లో పదోతరగతి చదివిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని గురువారం నిర్వహించారు. స్థానికంగా ఉన్నటువంటి రిసార్ట్ ప్రాంగణంలో జరిపారు. ప్రార్థన చేసి తమకు పాఠాలు బోధించిన కొంతమంది ఉపాధ్యాయులు మృతి చెందగా వారికి నివాళులర్పించారు. అనంతరం తమకు విద్యా బుద్ధులు నేర్పిన ఉపాధ్యాయుడు రాంచంద్రారెడ్డిని సన్మానించారు. అనంతరం తరగతి గదుల్లో చిన్ననాటి మధుర స్మృతులను నెమరేసుకుంటూ అనుభవాలను పంచుకున్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు ఉన్నారు.


1998-99 బ్యాచ్ పూర్వ విద్యార్థులు

ఎంవీఐకు వినతి

కల్వకుర్తి రూరల్, జూన్19: పట్టణంలోని ఫిట్‌నెస్ లేకుండా బస్సులను నడిపిస్తున్న ప్రైవేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని పీడీఎస్‌యూ నాయకులు డిమాండ్ చేశారు. గురువారం పట్టణంలోని ఎంవీఐ కార్యాలయంలో ఎంవీఐ అశోక్ కుమార్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రైవేట్ పాఠశాలల బస్సులను తనిఖీసి ఫిట్‌నెస్ లేని వాహనాలను సీజ్ చేయాలని కోరుతూ వినతి పత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో పీడీఎస్‌యూ నాయకులు సంతోశ్‌కుమార్, సాయి, రామ్, కార్తీక్ ఉన్నారు.

లక్కీడిప్ ద్వారా విద్యార్థుల ఎంపిక

నాగర్‌కర్నూల్ రూరల్, జూన్ 19: కలెక్టర్ ఆదేశానుసారం జిల్లాలోని బెస్ట్ అవైలబుల్ స్కూల్స్‌లో 2025-26 విద్యాసంవత్సరానికి 1, 5వ తరగతులలో షెడ్యూల్డ్ కులాల విద్యార్థులకు ప్రవేశం కల్పించేం దుకుగానూ ఈ నెల 21న ఉదయం11 గంటలకు కలెక్టర్ భవనంలో ఎంపిక నిర్వహించుడునని తెలిపారు. దరఖాస్తు చేసుకొన్న విద్యార్థుల తల్లిదండ్రులు హాజరు కావాలని ప్రకటనలో తెలిపారు.

థీమాతో మహిళా సంఘాలకు బీమా

మాట్లాడుతున్న స్త్రీ నిధి మేనేజర్

బిజినేపల్లి, జూన్ 19: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అందిస్తున్న లోన్ బీమా తమకు ప్రమాద బీమా పథకాలు స్వయం సహాయక సంఘాల సభ్యులకు దీమా కల్పిస్తున్నాయని జిల్లా స్త్రీనిధి మేనేజర్ విక్రమ్ కుమార్ అన్నారు. గురువారం మండలంలోని పోలేపల్లిలో మహిళా సంఘాల సభ్యులతో థీమా పథకంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మహిళా సంఘంలోని సభ్యులు స్త్రీ నిధి బ్యాంక్ లింకేజి రుణం పొంది సహజంగా మృతి చెందిన సభ్యురాలు కుటుంబానికి, సంఘానికి భారంగా మారకుండా బీమా సదుపాయం ప్రభుత్వం కల్పిస్తుందన్నారు. కార్యక్రమంలో రాంచందర్, సంఘాల సభ్యులు ఉన్నారు.

జిల్లా స్థాయికి ఎంపికైన విద్యార్థులు

విద్యార్థులను ఎంపిక చేస్తున్న దృశ్యం

బిజినేపల్లి, జూన్ 19: స్పోర్ట్స్ స్కూల్‌కు సంబంధించి ఎంపికైన విద్యార్థులు జిల్లా స్థాయికి పంపించుకున్నట్లు ఎంఈవో రఘునందన్ శర్మ అన్నారు. గురువారం మండలంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో మండల స్పోర్ట్స్ స్కూల్స్ ఎంపికను విద్యార్థులకు నిర్వహించారు. వీరిని ఎంపిక చేయనున్నట్లు తెలిపారు. నిరంజన్, బాలయ్య, మల్లికార్జున్, తిరుపతయ్య ఉన్నారు.

నాగర్‌కర్నూల్ జిల్లాలో క్షుద్ర పూజల కలకలం

పెద్దకొత్తపల్లి, జూన్ 19: జిల్లాలో క్షుద్ర పూజలు జరిగాయని వార్త కలకలం రేపింది. గురువారం మండలంలోని ముష్టిపల్లి సమీపంలోని ఊర చెరువు వద్ద కొంతమందికి క్షుద్ర పూజల ఆనవాళ్లు కనబడటంతో గ్రామం ఒక్కసారిగా ఉలిక్కి పడింది. గురువారం తెల్లవారు జామున క్షుద్ర పూజలు జరిగినట్లు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. దీంతో గ్రామంతో పాటు చూట్టు పక్కల గ్రామాల్లో కలవరం మొదలైంది. బాధిత కుటుంబ సభ్యులు సైతం పోలీస్‌సేష్టన్‌లో అనుమానితులపై ఫిర్యాదు చేశారు. ఘటనపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టినట్లు ఎస్సై సతీష్‌కుమార్ తెలిపారు.

అనీమియా వ్యాధిపై అప్రమత్తంగా ఉండాలి

మాట్లాడుతున్న డీఎంహెచ్‌వో స్వరాజ్యలక్ష్మి

- డీఎంహెచ్‌వో స్వరాజ్యలక్ష్మి

వెల్దండ, జూన్ 19: అనీమియా వ్యాధి పట్ల గిరిజన విద్యార్థులు అప్రత్తంగా ఉండాలని డీఎంహెచ్‌వో డాక్టర్ స్వరాజ్యలక్ష్మి అన్నారు. గురువారం మండలంలోని గుండాల వద్ద ఏకలవ్య మోడల్ గురుకుల పాఠశాలలో నిర్వహించిన ప్రపంచ సికిల్ సెల్ అనీమియా అవగాహన దినోత్సవ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. అనీమియా అనేది ఎర్రరక్త కణాలపై ప్రభావం చూపే జన్యుపరమైన రక్త సంబంధ వ్యాధి అని అన్నారు. ఇది గిరిజనులల్లో ఎక్కువగా ప్రభావం ఉంటుందన్నారు. దీంతో ఎక్కువగా రక్తహీనతకు గురవుతారని, వ్యాధి నిర్ధారణకు రక్త పరీక్ష చేయించుకోవాలని, చికిత్స తీసుకోకపోతే ప్రాణాంతకంగా మారుతుందన్నారు. కార్యక్రమంలో అడిషనల్ డీఎం అండ్ హెచ్‌వోలు వెంకట్ దాస్, బీమా నాయక్, సికిల్ సెల్ ప్రోగాం అధికారి డాక్టర్ ప్రదీప్, ప్రిన్సిపాల్ సుమాన్, డాక్టర్ సింధు, పర్వతాలు తదితరులు ఉన్నారు.

వనమహోత్సవానికి మొక్కలు సిద్ధం చేయాలి

నర్సరీలో మొక్కలను పరిశీలిస్తున్న ఎంపీడీవో లక్ష్మణ్

వెల్దండ, జూన్ 19: ప్రభుత్వం ఇచ్చిన టార్గెట్ ప్రకారం ప్రతి గ్రామంలో మొక్కలను జాగ్రత్తగా పెంచి వనమహోత్సవానికి సిద్ధం చేయాలని ఎంపీడీవో లక్ష్మణ్, ఉపాధిహామీ పథకం ఏపీవో ఈశ్వర్ జీ అన్నారు. గురువారం మండలంలోని గుండాలలో వన నర్సరీల్లో మొక్కల పెంపకాన్ని వారు పరిశీలించారు. ప్రతి గ్రామంలో 8500 మొక్కలు పెంచడమే లక్ష్యంగా పెట్టుకున్నట్లు ఏపీవో తెలిపారు. కార్యక్రమంలో కార్యదర్శులు, టీఏలు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

బస్సు సౌకర్యం కల్పించాలి..

డిపో మేనేజర్‌కు వినతి పత్రం అందజేస్తున్న సంతోశ్

వెల్దండ, జూన్ 19: మండలంలోని బైరాపూర్ గ్రామానికి ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలని పీడీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సంతోశ్ నాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా గురువారం ఆర్టీసీ డిపో మేనేజర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కల్వకుర్తి నుంచి బైరాపూర్ మీదుగా చారకొండ వరకు బస్సు నడిపేదని ఇప్పుడు బస్సును నిలిపివేయడంతో రాకపోకలకు ఇబ్బం దులు ఏర్పడ్డాయన్నారు. ప్రధానంగా విద్యార్థులకు కళాశాలలు, పాఠశాలలకు వెళ్ల డానికి సౌకర్యం లేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. వెంటనే బస్సును పునరుద్ధరించాలని కోరారు. కార్యక్రమంలో పీడీఎస్‌యూ నాయకులు రాము, విష్ణు తదితరులు ఉన్నారు.

బైక్‌ను ఢీకొట్టిన ఇసుక ట్రాక్టర్ : వ్యక్తికి తీవ్ర గాయాలు

వంగూరు, జూన్ 19: ఇసుక ట్రాక్టర్ ఢీకొని ఓ వ్యక్తి తీవ్ర గాయాలపాలైన ఘటన మండలంలోని రంగాపూర్ తండా శివారులో గురువారం చోటు చేసుకున్నది.గ్రామస్తుల కథనం ప్రకారం.. కొనాపూర్ తండాకు చెందిన రామావత్ శ్రీను రంగాపూర్ వెళ్లి తిరిగి స్వగ్రామానికి బైక్‌పై వస్తుండగా జాజాల గ్రామం నుంచి రంగాపూర్ వైపు వస్తున్న ఇసుక ట్రాక్టర్ బలంగా ఢీకొట్టడంతో బైక్‌పై ఉన్న శ్రీనుకు తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే అతడిని చికిత్సనిమిత్తం 108 ద్వారా కల్వకుర్తి ప్రభుత్వ దవాఖానకు తరలించగా పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌కు తరలించారు. కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై మహేశ్ తెలిపారు.

విద్యుదాఘాతానికి గేదె మృతి

పెద్దకొత్తపల్లి, జూన్ 19: మండలంలోని దేవుని తిర్మాలపూర్‌లో గురువారం విద్యుదాఘాతానికి గేదె మృతి చెందింది. ఘటనకు సంబంధించి స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన చొప్పరి బాలస్వామి తన పశువులను మేపేందుకు గ్రామ శివారులోకి వెళ్లడంతో అక్కడ విద్యుత్ తీగలు కిందపడి ఉండటంతో తీగలకు తగిలి గేదె మృతి చెందింది. మృతి చెందిన గేదె విలువ రూ. 50వేలు ఉంటుందని, ప్రభుత్వపరంగా ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు.

సామూహిక అక్షరాభ్యాసం

దేవదారికుంట తండా పాఠశాలలో అక్షరాభ్యాసం

ఉప్పునుంతల, జూన్ 19: మండలంలోని దేవదారికుంట తండా ప్రాథమిక పాఠశాలలో గురువారం బడిబాట కార్యక్రమంలో భాగంగా హెచ్ఎం నర్సింహ్మారెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థులకు సామూహిక అక్షరాభ్యాసం చేయించారు. ఈ సందర్భంగా ఎంఈవో చంద్రశేఖర్ మాట్లాడుతూ.. ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో విద్యాబోధన ఉంటుందన్నారు. కాంప్లెక్స్ హెచ్ఎం శ్రీనివాస్‌రెడ్డి, ఏఏపీసీ చైర్మన్ భాగ్యమ్మ, నాయకులు పర్వతాలు, రాందాస్, జైపాల్, పాఠశాల ఉపాధ్యాయులు రత్నప్రసాద్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎంఈవో జీవన్ కుమార్

ముగిసిన బడిబాట

అచ్చంపేటరూరల్, జూన్19: బడి బాట కార్యక్రమం గురువారంతో ముగిసిందని ఎంఈవో జీవన్ కుమార్ తెలిపారు. మండలంలోని నడింపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో ముగింపు కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడుతూ మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో కొత్త విద్యార్థులు దాదాపు 464 మంది నూతన అడ్మిషన్లు పొందినట్లు తెలిపారు. ఉపాధ్యాయులు నాణ్యమైన విద్యతోపాటు పౌష్టికాహారాన్ని అందించేందుకు కృషి చేయాలని ఆయన కోరారు. కార్యక్రమంలో స్ట్రాంగ్ టీచర్ రఘునాథ్ రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రైవేట్ విద్యాసంస్థల ఫీజు దోపిడీని అరికట్టాలి

కల్వకుర్తి: మాట్లాడుతున్న గణేశ్

కల్వకుర్తి, జూన్ 19: ప్రైవేట్ విద్యాసంస్థల ఫీజు దోపిడీని అరికట్టాలని తెలంగాణ జాగృతి జిల్లా అధ్యక్షుడు, బీఆర్ఎస్‌వీ మండల అధ్యక్షుడు దార మోహన్ గణేశ్ డిమాండ్ చేశారు. గురువారం పట్టణంలోని ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రైవేట్ పాఠశాలలో అధిక ఫీజులు వసూలు చేస్తూ విద్యను వ్యాపారంగా మార్చారని ఆందోళన వ్యక్తం చేశారు. పాఠశాలల్లోనే పుస్తకాలు, యూనిఫాంలను అమ్ముతూ దోచుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యను వ్యాపారంగా మలుచుకోని కోట్లు కొల్లగొడుతున్న విద్యాసంస్థల యజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బకాయిపడ్డ ఫీజు రీయింబర్‌మెంట్స్ వెంటనే విడుదల చేయాలన్నారు. కార్యక్రమంలో తెలంగాణ జాగృతి జిల్లా ఉపాధ్యక్షుడు శేఖర్‌గౌడ్, కృష్ణ, పరశురాం ముదులు, సైదులు, రాకేశ్ పాల్గొన్నారు.

చర్యలు తీసుకోండి

నాగర్‌కర్నూల్ రూరల్, జూన్ 19: ప్రభుత్వ నియమనిబంధనలు పాటించకుండా విచ్చలవిడిగా ప్రైవేట్ పాఠశాలలు రెచ్చిపోతున్నాయని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు దామెర కిరణ్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రైవేట్ విద్యాసంస్థలో యూనిఫాంస్, పాఠ్యపుస్తకాలు తమ పాఠశాలలోనే తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులను ఒత్తిడికి గురిచేస్తున్న పాఠశాలల యాజమాన్యలపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎండీ సయ్యద్, తారా సింగ్, జమాలుద్దీన్ పాల్గొన్నారు.

అధిక ఫీజులను నియంత్రించాలి

అచ్చంపేటరూరల్, జూన్ 19: ప్రైవేట్ పాఠశాలలో అధిక ఫీజులను నియంత్రించాలని ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో గురువారం ఎంఈవో జీవన్‌కుమార్‌కు పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని నాయకులు అందజేశారు. కార్యక్రమంలో నాయకులు మధు, శివప్రసాద్, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎండీ సయ్యద్ పాల్గొన్న సభ్యులు

ఎంఈవోకు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

ఆర్థిక సాయం అందజేస్తున్న శేఖర్

ఆర్థిక సాయం అందజేత

వెల్దండ, జూన్ 19: ఆపదలో ఉన్న వారికి అండగా ఉంటానని కుప్పగండ్ల మాజీ సర్పంచ్, బీఆర్ఎస్ జిల్లా నాయకుడు శేఖర్ ముదిరాజ్ అన్నారు. మండలంలోని కుప్పగండ్లలో బుధరాత్రి రాత్రి అనారోగ్యంతో మృతి చెందిన దుబ్బ పెద్దమ్మ కుటుంబాన్ని గురువారం ఆయన పరామర్శించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియపర్చి, ఓదార్చారు. తనవంతు సాయంగా 25 కేజీల సన్న బియ్యం, రూ.3వేల నగదు అందజేశారు. ఆయన తోపాటు బీఆర్ఎస్ నాయకులు దశరథం, దేవయ్య, పారేశా, ఎండీ ఆహ్మద్, బోజ్జయ్య, వెంకటయ్య ఉన్నారు.

పుస్తకావిష్కరణ

పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న మంత్రి జూపల్లి

నాగర్‌కర్నూల్‌టౌన్, జూన్ 19: కొల్లాపుల్ ప్రాంత వాసి జిల్లా కేంద్రానికి చెందిన ప్రైవేట్ టీచింగ్ ఫ్యాకల్టీ కవి, రచయిత ఫిజిక్స్ అరుణ్‌కుమార్ తొలి కవితా సంపుటి శూన్యం పుస్తకాన్ని మంత్రి జూపల్లి కృష్ణారావు చేతుల మీదుగా హైదరాబాద్‌లోని రవీంద్ర భారతిలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి అరుణ్‌ను అభినందించారు. కార్యక్రమంలో హైదరాబాద్ బుక్ ఫెయిర్ అధ్యక్షుడు యాకూబ్, దినకర్, సుబ్బయ్య, కాశన్న తదితరులు ఉన్నారు.

విద్యార్థులకు నోట్‌పుస్తకాల పంపిణీ

కల్వకుర్తి రూరల్, జూన్ 19: మండలంలోని ఎల్లికల్‌లో ప్రాథమిక పాఠశాలలో హెచ్ఎం జమీల్ అహ్మద్ ఆధ్వర్యంలో విద్యార్థులకు దాత శివకృష్ణ నోట్ పుస్తకాలను పంపిణీ చేశారు. దాత శివకృష్ణ కుమార్తె శ్రీలత జన్మదినాన్ని పురస్కరించుకుని విద్యార్థులకు నోట్ పుస్తకాలను అందించినట్లు హెచ్ఎం తెలిపారు. పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.

22న జిల్లాస్థాయి పోటీలకు ఎంపిక

కల్వకుర్తి రూరల్, జూన్19: పట్టణంలోని జెడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో 22న ఆదివారం జిల్లాస్థాయి అథ్లెటిక్స్ పోటీల ఎంపిక నిర్వహిస్తునట్లు జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ విజేందర్‌యాదవ్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ స్వాములు యాదవ్ గురువారం తెలిపారు. జూలై 6న హనుమ కొండలోని నెహ్రూ అథ్లెటిక్స్ స్టేడియంలో11వ తెలంగాణ రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు గాను 22న ఆదివారం 14 సంవత్సరాల నుంచి 10 సంవత్సరాలలోపు బాలబాలికలు అథ్లెటిక్స్‌లో క్రీడాకారులను ఎంపిక చేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు. క్రీడాకారులు ఒరిజినల్ ఆధార్, బర్త్ సర్టిఫికెట్లతో ఆదివారం ఉదయం 8 గంటలలోపు చేరుకోవాలన్నారు.

తాగునీరు అందించడమే లక్ష్యం

బల్మూర్, జూన్19: గ్రామాల్లో పేదలకు తాగు నీరు అందించడమే లక్ష్యమని మిషన్ భగీరథ డీఈ హేమలత అన్నారు. గురువారం మండలంలోని అంబగిరి, సీతారామపూర్ గ్రామాల్లో ఆమె పర్యటించారు. ఇంటింటికీ మిషన్ భగీరథ నీరు వస్తుందా? అని ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ పాఠశాల తదితర కార్యాలయాల్లో నీటి సరఫరాపై వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆమెతోపాటు ఏఈ మధుబాబు సిబ్బంది తదితరులు ఉన్నారు.

జాతీయ స్థాయికి ఎంపిక

కొల్లాపూర్ రూరల్, జూన్ 19: పట్టణంలోని జిల్లా పరిషత్ గాంధీ ఉన్నత పాఠశాల విద్యార్థి గౌతం కరాటేలో మంచి శిక్షణ పొంది, జిల్లా స్థాయి, నేడు రాష్ట్ర స్థాయిలో బంగారు పథకాన్ని సాధించినట్లు ఉపాధ్యాయులు తెలియజేశారు. అలాగే జాతీయ స్థాయిలో హరిద్వార్‌లో జరిగే కరాటే పోటీలో ఎంపికయ్యారు. గౌతమ్ భవిష్యత్ లో మరెన్నో విజయాలు సాధించాలని హెచ్ఎం శోభారాణి ఆకాంక్షించారు. మాస్టర్ రాజు, ఉపాధ్యాయులు అర్జున్ గౌడ్, కృష్ణ, మోహన్‌రాజు, నరేందర్ రెడ్డి, విజయలక్ష్మి పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇండ్ల పరిశీలన

తిమ్మాజిపేట, జూన్ 19: మండలంలోని బుద్దసముద్రంలో గురువారం ఇందిరమ్మ ఇండ్లను గ్రామ ప్రత్యేక అధికారి కమల్‌కుమార్, పంచాయతీ కార్యదర్శి విజయ్ పరిశీలించారు. గ్రామంలో మొదటి విడుతలో తమకు ఇండ్లు రాలేదని, గ్రామస్తులు ఎమ్మెల్